

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

24 జనవరి 2026 పేజీలు : 08






## ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం
# నారా లోకేశ

- యువనేత, మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ
- ఐటి మంత్రిగా విశాఖపట్నం నగరాన్ని భారతదేశపు 'డిజిటల్ గేట్‌వే' అభివృద్ధి చేశారు
- తాత ఎన్టీఆర్ క్రమశిక్షణ, తండ్రి చంద్రబాబు నాయుడు రాజనీతి రెండూ పుణికి పుచ్చుకున్న నాయకుడు లోకేష్
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

రాజకీయాల్లోకొచ్చి ప్రజాసేవ చేయాలనుకునే యువతకు మంత్రి నారా లోకేష్ రోల్ మాడల్ అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బీదా రవిచంద్రతో కలిసి కోవూరు పట్టణంలోని బాలికల పాఠశాలలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినులకు సైకిళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విమర్శల ను దీవెనలుగా మార్చు కుని లక్షలాది యువ తకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన నవ్యాంధ్ర ఆశాకిరణం నారా



లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏడు కొండల వాడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె దీవించారు. ఆంధ్రప్రదేశ్ రాజ కీయ చిత్రపటంపై ధృవతారలా వెలుగుతున్న నారా లోకేష్ జన్మదినం రాష్ట్ర ప్రజలకు మనం దరికీ పండుగ రోజుగా అభివర్ణించారు. 226 రోజుల్లో 3 వేల 132 కిలోమీటర్లు సాగిన యువ గళం పాద యాత్ర లోకేష్‌లో ఉన్న అసలైన పోరాట యోధుడిని ప్రపంచానికి పరిచయం చేసిందని కొని యాడారు. యువగళం పేరిట రాష్ట్రవ్యాప్తంగా 226 రోజులు పాదయాత్ర చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని యువనేత లోకేష్ పుట్టినరోజు సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 8, 9 చదివే 226 మంది బాలికలకు సైకిల్స్ ఇవ్వడం చాలా సంతోషంగా -మిగతా 2లో

# 'కలర్స్ ఆఫ్ నెల్లూరు'
## చిత్రకళా ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో శుక్రవారం 'కలర్స్ ఆఫ్ నెల్లూరు' పేరుతో జిల్లాకు చెందిన 12 మంది చిత్రకారులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ చిత్రకళా ప్రదర్శన ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు 4 రోజుల పాటు కొనసాగుతుందని, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి చిత్రాలను ఆస్వాదించి స్థానిక చిత్రకారులను ప్రోత్సహించి ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. అతిథి గా పాల్గొన్న 25 కళలు అసోసియేషన్ అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రదర్శనలో ఉన్న చిత్రాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయని, ప్రజలు చిత్రాలను -మిగతా 2లో

# యువతరానికి స్ఫూర్తి
## నారా లోకేష్ బాబు

- మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు
- గీతామయి వృద్ధాశ్రమంలో అన్నదానం
- వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

వివరాలు 2లో



యువగళం పాదయాత్ర పూర్తయి జనవరి 27వ తేదీకి మూడేళ్లు పూర్తవుతోంది.. లోకేష్ బాబు ఆ పాదయాత్ర చేపట్టిన రోజే రాష్ట్రానికి మంచి రోజులు ప్రారంభమయ్యాయి. పాదయాత్రలో మొదటి అడుగు వేసిన రోజు నుంచే అనేక ఇబ్బందులు సృష్టించారు.. అడుగడుగునా ఆటంకాలు కల్పించారు.. ఎక్కడా వెనకడుగు వేయకుండా వీరోచితంగా ముందుకు సాగి రాష్ట్రంలోని యువతకు లోకేష్ స్ఫూర్తిగా నిలిచారు..

# కలెక్టరేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హాజరైన ఉద్యోగస్తుల అందరిచే జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 1950, జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘం ఏర్పడిన సందర్భంగా జనవరి 25, 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఓటర్ల నమోదు పెంచడం, ఓటు హక్కుపై అవగాహన కల్పించడం, యువతను ఓటరుగా నమోదుకై ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ




ఓటు హక్కు కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్, కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పాడి రైతుల సమస్యలు పరిష్కరిస్తూ..

# డెయిరీని లాభాల బాటలో నడిపించండి

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి - నెల్లూరు డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ నాయుడుకు అభినందనలు**



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర ప్రసాద్ నాయుడు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, డెయిరీ చైర్మన్ ప్రసాద్ నాయుడు, మీవీజు డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడులను భారీ గజమాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. తనపై నమ్మకంతో నెల్లూరు డెయిరీ చైర్మన్ బాధ్యతను అప్పగించినందుకు ప్రసాద్ నాయుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు డెయిరీ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నెల్లూరు డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ నాయుడును ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. పాడి రైతుల సమస్యలను పరిష్కరిస్తూ, వారికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. డెయిరీని లాభాలబాటలో నడిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, ఇందుకూరుపేట కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ గంధవరపు అమరనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# యువతరానికి స్ఫూర్తి నారా లోకేష్ బాబు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువగళం పాదయాత్ర పూర్తయి జనవరి 27వ తేదీకి మూడేళ్లు పూర్తవుతోంది.. లోకేష్ బాబు ఆ పాదయాత్ర చేపట్టిన రోజే రాష్ట్రానికి మంచి రోజులు ప్రారంభమయ్యాయి. పాదయాత్రలో మొదటి అడుగు వేసిన రోజు నుంచే అనేక ఇబ్బందులు సృష్టించారు.. అడుగడుగునా ఆటంకాలు కల్పించారు.. ఎక్కడా వెనకడుగు వేయకుండా వీరోచితంగా ముందుకు సాగి రాష్ట్రంలోని యువతకు లోకేష్ స్ఫూర్తిగా నిలిచారని సర్వేపల్లి నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు అతిథులుగా హాజరైన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సర్వేపల్లి యువ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. విద్య, ఐటీ శాఖ మంత్రిగా నారా లోకేష్ బాబు తనదైన శైలిలో రాణిస్తున్నారన్నారు. ఇలాంటి కీలకశాఖలను విద్యావంతులు చేపడితే ఫలితాలు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. అత్యుతమ విద్యాపాలసీ అమలు చేయడంతో పాటు దాని అమలులో మెగా పీటీఎంల ద్వారా తల్లిదండ్రులను భాగస్వాములు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన జరుగుతోందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో భారీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థినులకు 3132 సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నామన్నారు. మొదట విడతగా 8,9 తరగతుల విద్యార్థినులకు 1890 సైకిళ్లు అందజేయనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరులోపు అన్ని స్కూళ్ల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. వైసీపీ అరాచక పాలనలో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయిన పరిస్థితుల్లో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అందరికీ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండటానికి కారణం లోకేష్ కష్టం, పట్టుదలే అని సోమిరెడ్డి పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం నారా లోకేష్

*(మొదటి పేజీ తరువాయి)*

ఉందన్నారు. ఐటి మంత్రిగా విశాఖపట్నం నగరాన్ని భారతదేశపు 'డిజిటల్ గేట్‌వే'గా మార్చడంలో నారా లోకేష్ ఐటీ మంత్రిగా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. తాత ఎన్టీఆర్ క్రమశిక్షణ, తండ్రి చంద్రబాబు నాయుడు రాజనీతి రెండూ పుణికి పుచ్చుకున్న నాయకుడిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. విద్యాశాఖను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా ఉపాధికి వారధిగా మారుస్తూ రాష్ట్ర దిశ దశ మార్చేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టి ఐటీ విప్లవం తెస్తే.. నేడు లోకేష్ విశాఖలో డేటా సెంటర్లతో ఏఐ విప్లవానికి నాంది పలుకుతున్నారన్నారు. విద్యాశాఖను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా ఉపాధికి వారధిగా మారుస్తున్న మంత్రి లోకేష్‌ని అభినందించారు. నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకను బాలికలకు సైకిళ్ళ పంపిణి అనే గొప్ప సేవ కార్యక్రమంగా మార్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సైకిళ్ళు అందుకున్న విద్యార్థినులు జాగ్రత్తగా నడపాలని బాగా చదువుకుని రేపటి తరాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలలో 8, 9 తరగతులు చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళు అందివ్వనున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మంత్రి లోకేష్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచితంగా సైకిళ్ళు గతంలో పాఠశాల, హాస్టల్లో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇన్వర్టర్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపి



వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో బాలికల హైస్కూల్ హెడ్మాస్టర్ గిద్దలూరు సోఫియా, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, యద్దలపూడి నాగరాజ, జిల్లా టిడిపి కార్యదర్శి యాకసిరి రమణమ్మ, స్థానిక నాయకులు చెరుకూరు మహేష్, ముసలి సుధాకర్, గాదిరాజు అశోక్, నాటకరాణి వెంకట్, బలరావు, బత్తల రమేష్, పెంచలయ్య, దారపనేని శ్రీనివాసులు నాయుడు, షేక్ ఫిరోజ్, తవికుమార్, సుజిత్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

### 'కలర్స్ ఆఫ్ నెల్లూరు' చిత్రకళా ప్రదర్శన

### ప్రారంభించిన కలెక్టర్



*(మొదటి పేజీ తరువాయి)*

కొనుగోలు చేసి చిత్రకారులను తప్పక ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. మరో అతిథి శ్రేయా రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆగస్టిన్ మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్రస్థాయికి సరిపడే చిత్రాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు తప్పక దర్శించి చిత్రకారుల ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. ఈ చిత్రకళా ప్రారంభోత్సవంలో దోర్నాదుల హరిబాబు, అందె శ్రీనివాసులుతో పాటు చిత్రకారులు అన్నపూర్ణ, అమీర్జాన్, సుందరబాబు, సునీతా రవి, శ్రీనాథ్ గుర్రం, శేషయ్య, రమణ పేరం, బాలకృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, గజేంద్ర, కృష్ణమనాయుడు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### సుభాష్ చంద్రబోస్ ధైర్య, సాహసాలు

## నేటి యువతకు ఆదర్శం కావాలి

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సింహగర్జన చేసి బ్రిటిషర్లను ముచ్చమటలు పట్టించిన మహా యోధులని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నేతాజీ ధైర్య, సాహసాలను కొనియాడారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని తన నివాసంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్రతో కలిసి ఆమె నేతాజీ చిత్ర పటానికి పుష్పాంజలి అర్పించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నేటి ఐఏఎస్‌తో సమానమైన ఐసీఎస్‌కు ఎంపికైన నేతాజీ కలెక్టర్ స్థాయి ఉద్యోగాన్ని కాదని, మాతృభూమి విముక్తి కోసం జీవితాన్ని అంకితం చేశారని, దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన సుభాష్ చంద్రబోస్ సేవలు అమూల్యమన్నారు. తెల్లవాళ్ళను తరిమికొట్టేందుకై ఆజాద్ హింద్ ఫౌజ్ పేరిట సైనిక పటాలం ఏర్పాటు చేసి సుభాష్ చంద్రబోస్ జీవితం దేశభక్తికి చిరునామాగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అభివర్ణించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలకు స్మరించుకుంటూ ఆయన జయంతిని భారత ప్రభుత్వం 'పరాక్రమ్ దివస్'గా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటును హక్కుగా భావించాలి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఓటును అందరూ హక్కుగా భావించాలని ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగాశుక్రవారం ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో పఠాన్ రఫీ ఖాన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పని హక్కు కాపాడుకుందాం.. ఉపాధి హామీని రక్షించుకుందాం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీని రక్షించుకుంటేనే పని హక్కులు కాపాడుకోగలమని అవగాహన కల్పిస్తూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం 5వరోజు నెల్లూరు రూరల్ మండలంలోని గొల్ల కందుకూరు, సజ్జాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కార్మికులకు బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయల నిధులను కేటాయించడం ఇష్టం లేక పెట్టుబడిదారులను సంతృప్తి పరిచేందుకు ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి నూతనంగా ఉపాధి కార్మికుల పని హక్కును కోల్పోయేలా విబిజి రాంజీ చట్టం తెచ్చిందని దీనితో కోట్లాదిమంది ఉపాధి కార్మికులకు నష్టం వాటిల్ల నుందని, అయితే ఇటీవల జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో బడా పెట్టుబడిదారులే దేశంలో పెరుగుతున్న అసమానతలను గుర్తించి ప్రజల ఆగ్రహానికి గురికాకముందే తమపై సంపద పన్ను వేయాలని మాట్లాడారని దీనిని బట్టి కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసమైనా వారి సంప వారి సంపదపై పన్నులు వేసి ప్రజలకు ఉపయోగపడే లా వున్న ఉపాధి హామీ పరులకు తగినన్ని నిధులు కేటాయించి చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, పాదర్తి మస్తానయ్య, గుడి రవీంద్ర, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, మరిమేసి కామాక్షయ్య మరిమేసి పెంచలయ్య, ఎస్కే నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేదగిరిపై రథసప్తమి పండుగ సందర్భంగా సప్తవాహన సేవలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండపై వేదగిరి క్షేత్రంగా వెలసియున్న వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానంలో రథసప్తమి పండుగ సందర్భంగా ఆదివారం అనగా తేదీ 25-01-2026 ఉదయం నుండి రాత్రి వరకు సప్తవాహన సేవలు అత్యంత వైభవంగా జరుగునని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి, పాలక మండలి సభ్యులు తెలిపారు. రథ సప్తమి అనగా సూర్య భగవానుని జయంతి కనుక ఆరోగ్య ప్రదాత అయిన సూర్య భగవానుని జయంతి సందర్భంగా తిరుమల కొండపై జరిగే విధంగా నరసింహ కొండపై కూడా సప్త వాహన సేవలు అనగా ఆదివారము ఉదయం 6-30 గంటలకు ముందుగా స్వామి వారిని సూర్య ప్రభ వాహనంపై అలంకరించి సూర్యోదయంతో గిరిప్రదక్షిణ ఉత్సవం మొదలై తదుపరి ఉదయం 8 -30 గంటలకు శేష వాహనం సేవ, 10 గంటలకు హనుమంత వాహన సేవ, 11-30 గంటలకు చిన్న గరుడ వాహన సేవ, 12-30 గంటలకు చక్ర స్నానం, సాయంత్రం 4 గంటలకు సింహ వాహన సేవ, 5 గంటలకు హంస వాహన సేవ, అదేరోజు రాత్రి 7-30 గంటలకు చంద్ర ప్రభ వాహన సేవ విశేష అలంకారములతో, వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో, కోలాటములు, భజనలు, తప్పెట్లతో వైభవముగా సప్త వాహన సేవలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులందరూ అన్నీ సేవలలో పాల్గొని, తీర్ధ ప్రసాదములు, అన్న ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి, అమ్మవార్ల అనుగ్రహము పొందవలసినదిగా ప్రార్ధనా పూర్వకంగా ఆహ్వానించారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై నిలిచిన పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 19వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ భవన్ ప్రాంతీయ కార్యాలయంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్యయాదవ్ చేతుల మీదుగా సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ.. కటక్ ప్రాంతానికి చెందిన జానకిరామ్ బోస్- ప్రభావతి దేవి పుణ్య దంపతులకు 1867 జనవరి 23న జన్మించిన సుభాష్ చంద్రబోస్ భారతదేశ చిత్రపటంలో అశేష కీర్తితో నిలిచిపోయిన కొద్ది మందిలో ఒకరుగా స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. బ్రిటిష్ నియంతృత్వ పాలనలో మగ్గుతున్న భారతీయులకు ఆపన్న హస్తం అందించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వారిలో నూతనోత్తేజాన్ని నింపారని తెలిపారు. భారతదేశ ప్రజలను జాతీయ ఉద్యమం వైపు నడిపించిన ఘనత సుభాష్ చంద్రబోస్ దేనని పేర్కొన్నారు. ఆంగ్లేయన పాలిట సింహ స్వప్నమై నిలిచిన నేతాజీ సాగించిన సుదీర్ఘ పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. భారతీయులకు బానిస సంకెళ్ల నుంచి విముక్తిని కల్పించేందుకు



కంకణం కట్టుకొని అలుపెరుగని పోరాటాల ద్వారా బ్రిటిష్ వారికి నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1945 జూలై 18న అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని, జాతి రత్నంగా నిలిచిన నేతాజీ బహుశా విమాన ప్రమాదంలో మరణించి ఉండవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేటితరంతో పాటు భావితరాలకు సైతం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలవాలని.. నేతాజీ ఆశయ బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని ఈ సందర్భంగా ఉల్లిపాయల శంకరయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ సభ్యులు బి.రాంబాబు, వి.శ్రీనివాసులు, ఓ మాధవరాజు, కే.రాజాచారి, ఎస్.మధు, టి.శివ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు జనసేన ఘన నివాళులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర సమరయోధులు, మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదినాన్ని పురస్కరించుకొని, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం గోమతి నగర్ ఆధ్వర్యంలో నెల్లూరు మినీ బైపాస్‌లోని సుభాష్ చంద్ర బోస్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్‌గా, గునుకుల కిషోర్ మాట్లాడుతూ.. సుభాష్ చంద్ర బోస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్ని జ్వాలలా నిలిచిన మహానాయకుడు అని కొనియాడారు. నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అనే నినాదంతో యువతలో దేశభక్తిని నింపిన ధీరుడు, ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి బ్రిటిష్ పాలనకు సవాల్ విసిరిన వీరుడులి అని తెలిపారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన దేశభక్తుడు నేతాజీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కార్యాలయ ఇంచార్జ్ జమీర్, జనసేన నాయకులు గుర్రశీ కిషోర్, అశోక్, శరవణ, నరహరి, వరుణ్, బ్లూ బర్డ్ సెక్యూరిటీస్ అధినేత శివకృష్ణ, తదితరులు పాల్గొని నేతాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.

## ఏపీ ఎన్జీఓఎస్ నూతన డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వింజమూరు తాలూకా యూనిట్ (కలిగిరి, కొండాపురం, వింజమూరు మండలాలు) అధ్యక్షులు వెలుగోటి మధు, కార్యదర్శి కె.రామారావు, ఉపాధ్యక్షులు వింజమూరు ఎంపీడీఓ కె.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని అసోసియేషన్ సభ్యులు క్యాంపు ఆఫీస్ లో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఏపీఎన్జీ జీవో ఎస్ అసోసియేషన్ డైరీలను, క్యాలెండర్‌లను ఎమ్మెల్యే చేతులు మీద ఆవిష్కరణ చేయటం జరిగింది. నూతనంగా ఎన్నికైన వింజమూరు మండల అధ్యక్షురాలు వి.హైమావతిని, ఎమ్మెల్యేని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయటం జరిగింది. వింజమూరు తాలూకా కార్యవర్గం సభ్యులను పేరుపేరునా పరిచయం చేసుకొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.కిరణ్ కుమార్, ట్రెజరర్ పి.నరసయ్య, జాయింట్ సెక్రటరీలు ఏ.వివేకా, బివిజయమ్మ, డిస్ట్రిక్ట్ కౌన్సిల్ సభ్యులు ఏ.మల్లికార్జున, డి.అజయకుమార్, ఎం.జ్యోత్స్న, సభ్యులు వి.మానస, రత్నం, డి. సురేష్, శీలం శ్రీనివాసులు మూడు మండలాల ఏపీఎన్జీ జీవో ఎస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## కంపసముద్రంలో లోకేష్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా మహిళల సాధికార సంస్థ జిల్లా అధ్యక్షురాలు మల్లు స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల మధ్య రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కేరింతల మధ్య కేక్‌ను కట్ చేసి కేకు, స్వీట్లు పంచుకొని నారా లోకేష్‌కు హ్యాపీ బర్త్ డే టు యు అన్నయ్య అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లు స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి పార్టీ నేతలకు ఎప్పుడు వెన్నంట ఉండి ధైర్యాన్ని తెలిపే తమ యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను తమ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర అభివృద్ధి కోసం తీవ్రంగా శ్రమిస్తున్న లోకేష్ బాబుకు ముక్కోటి దేవతలు మరింతగా శక్తిని ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పరమ వీర దివాస్ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బోస్ విగ్రహానికి బిజెపి నేతలు ఈ సందర్భంగా బిజెపి నేత మిడతల రమేష్ తాత్కాలిక మెట్లు ఏర్పాటు చేసుకొని నివాళులర్పించారు. కాంగ్రెస్ పాలనలో సుభాష్ చంద్రబోస్ ను చరిత్రలో తక్కువ చేశారు. నేడు నెల్లూరులో అధికారులు బోస్ విగ్రహానికి నివాళులర్పించేందుకు మెట్లు కూడా ఏర్పాటు చేయలేదు. 2021లో కేంద్ర ప్రభుత్వం సుభాష్ చంద్రబోస్ జయంతిని పరమవీర దివాసుగా ప్రకటించింది. నెల్లూరులో అధికారులు పరమవీర దివాస్‌ను నిర్లక్ష్యం చేశారని రమేష్ ఆవేదన చెందారు. బోస్ విగ్రహానికి నివాళులర్పించేందుకు మెట్లను కూడా అధికారులు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని రమేష్ పేర్కొన్నారు. భారత దేశ స్వాతంత్రం కోసం అసమాన పోరాట సేవలు చేసిన ఏకైక వ్యక్తి. 1943లో పోర్ట్ బ్లేయిర్‌లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన వ్యక్తి సుభాష్ చంద్రబోసని రమేష్ తెలిపారు. సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23ను పరాక్రమ దివాసుగా 2021లో కేంద్ర మోడీ సర్కార్ ప్రకటించింది. బోస్ సైనిక నిర్ణయాల వల్లనే ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భారత సైనికులు బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలుపెట్టారు. విధి లేని పరిస్థితుల్లో బ్రిటిష్ పాలకులు భారత్‌ను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 1947లో సుభాష్ చంద్రబోస్ ఉండి ఉంటే భారత్ రెండుగా విభజింపబడేది కాదు. ఆ మహావీరునికి నివాళులర్పించడం గర్వంగా ఉందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, సుజన, ఆదినారాయణ, అల్లి రవి కుమార్ యాదవ్, త్యాగరాజు నారాయణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడిమూరు నందలి శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల నందు వసంత పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆది దైవమైన శ్రీ గణపతి శ్రీ సరస్వతి అమ్మవార్ల చిత్రపటాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు కలశాన్ని ఏర్పాటు చేసి అర్చకులు కలశ పూజ విఘ్నేశ్వర పూజ అనంతరం వాగ్దేవి వీణాపాణి చదువుల రాణి అయినా సరస్వతీమాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. తదుపరి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థినీ విద్యార్థులు భక్తితో అమ్మవారికి కాయ కర్పూరం చెల్లించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల రాణి అయినా సరస్వతీదేవి జన్మదినమైన మాఘ శుక్ల పంచమి రోజున వసంత పంచమిగా జరుపుకుంటామని తెలిపారు వసంతకాలం ప్రారంభ మయ్యే సమయం గనుక ఈ పంచమని వసంత పంచమి అని సరస్వతి దేవికి పుట్టినరోజు అని కనుక ఈ పండుగను భక్తితో జరుపుకున్నట్లయితే అమ్మవారి కరుణాకటాక్షములు కలిగి ఉత్తమ జ్ఞానం అలవడుతుందని వారు తెలిపారు. చివరిగా విద్యార్థినీ విద్యార్థులకు పంచామృతం నైవేద్యం ప్రసాదంగా పంచిపెట్టారు. విద్యార్థులు ఎంతో భక్తితో అమ్మవారిని పూజించుకున్నారు ఉత్తమ విద్యను పొందే విధంగా ఆశీర్వదించవలసిందిగా ఆ తల్లిని కోరుకున్నారు కార్యక్రమంలో యు వెంకట్ రెడ్డి డి కృష్ణారెడ్డి డి భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం శ్రీనివాసులు డి శ్రీనివాసులు జాని బాబా షేక్ షకీల ఏ జయరామిరెడ్డి భాను మమత నాగలక్ష్మి తేజస్విని వరలక్ష్మి రాధా వై.శ్రావణి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# మంత్రి నారా లోకేష్ బర్త్ డే



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు అని సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మనుబోలు బైపాస్ రోడ్ సర్కిల్ వద్ద శుక్రవారం రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేసి దశ దిశ నిర్దా నిర్దేశించి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆయన కీలకపాత్ర పోషించాడని రాజగోపాల్ రెడ్డి చెప్పారు. ఆయన పాద యాత్ర చేసి మూడు సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 3.132 కిలోమీటర్లు పాదయాత్రకు గుర్తుగా బాలికలకు 3132 సైకిళ్ళు ఇవ్వడానికి టిడిపి పార్టీ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు ఇందులో భాగంగా మొదటి విడతగా 1872 సైకిళ్ళు బాలికలకు ఇచ్చేందుకు కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. నారా లోకేష్ దేశ విదేశాల్లో పర్యటించి అక్కడ రాజకీయ పరిస్థితులు అక్కడ విద్యా విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారని చెప్పారు..,నారా లోకేష్ బాబు రాష్ట్ర అభివృద్ధి కోసం బాగా కష్టపడుతున్నారని కొనియాడారు.ఈ ప్రయత్నంలో నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా మెగా డీఎస్సీఅమలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారని కితాబు నిచ్చారు ఐ.టి శాఖ మంత్రిగా ఆయన రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు ఇందులో భాగంగా ఫోర్బు నరీ కంపెనీ రాష్ట్రంలో పెట్టేందుకు లోకేష్ చేసిన ప్రయత్నం అభినందనీయమన్నారు. ముందుగా నారా లోకేష్‌కి సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులుశివుడు రాజా గౌడ్ ఘన స్వాగతం పలికారు ముందుగా ఆయనకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛమ్ ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు తినిపించగా నాయకులు కేక కట్ చేసి రాజగోపాల్ రెడ్డికి తినిపించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నారా లోకేష్ వర్ధిల్లాలి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు ఇచ్చారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జిందాబాద్ నారా లోకేష్ వర్ధిల్లాలి సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వర్ధిల్లాలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్ధిల్లాలి అంటూ పార్టీ నాయకులు కార్యకర్తలు నినాదాలచేశారు. దీంతో సందడిగా లోకేష్ బర్త్‌డే జరిగింది. అనంతరం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వాసుపత్రికి పార్టీ నాయకులతో కలిసి వెళ్లారు. అక్కడ పార్టీ నాయకులు ఆరోగ్య సిబ్బంది సమక్షంలో రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు. సంజీవయ్య కాలనీలోని పేద మహిళలకు రాజగోపాల్ రెడ్డి దుప్పట్లు పళ్ళు పంపిణీ చేశారు. అదే సమయంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య కనుపూరుకాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మస్తాన్ నాయుడు. సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడ్ మనుబోలు టౌన్ మాజీ అధ్యక్షులు సాని వెంకటరమణయ్య చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి మనుబోలు సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, నీటి సంఘం అధ్యక్షులు పచ్చిపాలరామిరెడ్డి కనుపూరుకాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు జట్ల కొండూరు నీటి సంఘం అధ్యక్షులు ఏలూరు కోదండరామిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎస్కే అమీర్ భాషా, (అక్కంపేట) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నూనె లక్ష్మయ్య యాదవ్. రాష్ట్ర కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. చల్లగిరి ప్రసాద్.టిడిపి సీనియర్ నాయకులు కలికి వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్, సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడ్. టౌన్ అధ్యక్షులు మారంరెడ్డి రమణా రెడ్డి, జట్ల కొండూరు మాజీ సర్పంచ్ వెందోటి భాస్కర్ రెడ్డి. ఉడతా విజయ్, కాపు సంఘ అధ్యక్షులు శ్రీరామశెట్టిమాల్యాద్రి. జనసేన పార్టీ నాయకులు ఎస్కే కరిముల్లా, పెనుబాక మహేష్ ఎస్.కె జకీర్, మానుగుంట సుధాకర్ రెడ్డి, ఉడతా రాజేంద్ర, సూరిశెట్టి సుమన్(పిడూరుపాలెం), చింతల వెంకటేశ్వర్లు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటి నాయుడు, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి టివిఎన్ ప్రసాద్ నాయుడు తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన సందర్భంగా తూర్పు అగ్రకట్టలో చల్లా యానా దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పచ్చిగల్ల రత్నయ్య, దందోలు బాలకృష్ణారెడ్డి మైనార్టీ నాయకులు ఖాజా మొహిద్దీన్, కృష్ణారెడ్డి, నరేష్ నాయుడు, రత్నం యాదవ్, శివాజీ, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి స్కూల్లో ఘనంగా అక్షరాభ్యాసం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ గాయత్రి స్కూల్లో శుక్రవారం వసంత పంచమి కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సరస్వతిదేవీ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. పలువురు చిన్నారులకు నూతన పలకలు అందజేశారు. చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు ఇచ్చారు. వారు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులు సరస్వతి దేవీ చిత్ర పటం వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించండి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్.కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత జీవనరక్ష కార్యక్రమంలో భాగంగా 167–బీజీ జాతీయ రహదారి నిర్వహణ సిబ్బంది. వాహనదారులతో కలిసి పట్టణంలోని గండిపాళెం జంక్షన్ వద్ద అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతివేగం ప్రమాదాలకు నిలయమన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. క్రాసింగ్ వద్ద వాహనాలను మళ్లించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. జాతీయ రహదారి ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి నిర్వహణ అధికారులు కొండ్రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, షేక్ ఇర్షాద్, పోలీసులు హైవే సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో కేష్ జన్మదిన వేడుకలు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు సేవ చేసి వారి సంతృప్తిలో ఆనందించడమే నిజమైన శుభాకాంక్షలు అన్న యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలో పేదలకు సేవ చేస్తూ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇంగ్లీష్ లెటర్లతో మంత్రి నారా లోకేష్ మానవహారం నిర్వహించి మహిళా మణులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ నాలుగు రకాల సేవలు వారి ముంగిట నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇది పెద్ద పండుగ అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ పథకం, మెగా డీఎస్సీ ద్వారా లబ్ధి చేకూరిన ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళలు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేయనున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆయన తనయుడు నారా లోకేష్ విద్యాశాఖలో వినూత్న మార్పులు తీసుకువచ్చారన్నారు. అటువంటి నాయకుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మై టిడిపి యాప్ వినియోగించడంలో మొదటి స్థానంలో నిలిచిన ఆనంద్‌ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శాలువాతో సన్మానించారు. అనంతరం సుమారు 87లక్షల రూపాయల విలువ గలిగిన 115 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు ఎస్సీ ఎస్టీ పేద మహిళలకు దుత్తలూరులో చీరలు, వరికుంటపాడు దుప్పట్లు, సీతారాంపురంలో చీరలు మండల నాయకత్వంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై ఆయన చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరు ఎంపీపీ వని పెంట హైమావతి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, 8 మండలాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, మహిళా మణులు, గ్రామ కమిటీ మండల కమిటీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో 2.23 లక్షల ఎకరాలకు సాగునీరు

● త్వరలోనే ఆఫ్రాన్ పనులు ప్రారంభం.. వర్షాకాల సీజన్ నాటికి పూర్తి ● ఈ ఏడాది జూన్ నాటికి గేట్ల మరమ్మత్తు పనులు పూర్తి ● సోమశిలలో 71.4 టీఎంసీలతో పూర్తిస్థాయి నీటి నిల్వలు ● త్రాగు.. సాగు అవసరాలకు ఎలాంటి డోకా లేదు ● రైతులు, ప్రజలు నీటి పొదుపు పాటించాలి ● సూపరింటెంటింగ్ ఇంజనీరు బీవీ రమణారెడ్డి



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేస్తున్న రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఐఏబి తీర్మానం ప్రకారం జిల్లా వరప్రసాదినిగా అశేష ప్రాధాన్యతను సంతరించుకున్న సోమశిల రిజర్వాయర్ నుంచి 2.23 లక్షల ఎకరాల ఆయకట్టు పంటలు సస్యశ్యామలం చేసుకునేందుకు అవసరమైన సాగునీరు అందిస్తున్నట్లు సూపరిం టెంటింగ్ ఇంజనీరు బివి రమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని దర్గా మిట్ట వద్ద ఉన్న సోమశిల సర్కిల్ కార్యాలయంలో తనను కలిసిన పలువురు రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఖరీఫ్ సీజన్‌లో 2.23 లక్షల ఎకరాల పంటల సాగు నిమిత్తం 23 టీఎంసీల సోమశిల నీటిని కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా సోమశిల జలాశయం వద్ద పెండింగ్‌లో ఉన్న ఆఫ్రాన్ మరమ్మతు పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రూ.100కోట్ల వ్యయ అంచనాలతో చేపడుతున్న ఆఫ్రాన్ పనులను ఈ ఏడాది వర్షాకాల సీజన్ నాటికి పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యమన్నారు. ఇదే క్రమంలో మరమ్మత్తు పనులు జరుగుతున్న 12 గేట్లు జూన్ నాటికి పూర్తవుతాయని ఆయన తెలిపారు. సోమశిల జలాశయంలో నికర నీటి సామర్థ్యం 78 టీఎంసీలకు గాను ఇప్పటివరకు 74 టీఎంసీల నీటిని పూర్తిస్థాయిలో నిర్వహించామని, త్రాగు, సాగు అవసరాలకు ఎలాంటి డోకా ఉండబోదన్నారు. సోమశిల రిజర్వాయర్ పరిరక్షణతోపాటు నీటి నిల్వలు, నీటి విడుదల ప్రక్రియ, అనుసంధాన కెనాల్స్ స్థితిగతులపై స్పెషల్ మానిటరింగ్ చర్యలతో అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. రోజుకు 24గంటలపాటు షిఫ్టులవారీగా అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. వేసవి సీజన్ సమీపిస్తున్నందున రైతులు, ప్రజలు నీటి పొదుపును పాటించాలని, సమృద్ధిగా నీటి నందించే అక్షయపాత్రలాంటి జలవనరు సోమశిల డ్యామ్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులతో పాటు రైతులు, ప్రజలపై ఉందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల దిశ నిర్దేశిత మార్గదర్శకాలు, ఉద్యోగులు, రైతులు, ప్రజల భాగస్వామ్యాలతో జిల్లా వరప్రసాదిని జలాశయం స్థానాన్ని పురోగభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# జెట్టింగ్ అండ్ సక్కింగ్ మిషన్ పనితీరు పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భూగర్భ డ్రైనేజీ వ్యర్థాలను పూర్తిస్థాయి సాంకేతికత కలిగిన యంత్రాల ద్వారా తొలగించే ప్రక్రియలో భాగంగా 'జెట్టింగ్ అండ్ సక్కింగ్ మిషన్' పనితీరును నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమీషనర్ వైఓ నందన్‌లు శుక్రవారం పరిశీలించారు. స్థానిక బోసు బొమ్మ కూడలి ప్రాంతంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో మిషన్ ద్వారా వ్యర్థాలను తొలగించే ప్రక్రియను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి వారు పరిశీలించి సంతృప్తిని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు అవసరమైన అధునాతన సాంకేతిక యంత్రాలను సమకూర్చే ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ట్రయల్ రన్ చేస్తున్న జట్టింగ్ మిషన్ కన్నా అధునాతనమైన మెరుగైన యంత్రాలను అతి త్వరలో నగరపాలక సంస్థ అందుకోనుందని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికుల జీవన భద్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని రక్షణ చర్యలను తీసుకుని అధునాతన సాంకేతిక యంత్రాల ద్వారా భూగర్భ డ్రైనేజీ పనులను చేపడుతున్నామని, సరికొత్త యంత్రాలను సమకూర్చుకొని ప్రణాళిక బద్ధంగా నగరవ్యాప్తంగా పారిశుద్ధ నిర్వహణ పనులను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతు జానీ, ఈఈ అనిల్ కుమార్, డిఈ శ్రీనివాసులురెడ్డి, ఎఈలు నరేంద్ర, పవన్ కళ్యాణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశించిన అనుమతులు మేరకు నిర్మాణాలు జరగాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ నందన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫైర్ సర్వీసెస్ విభాగం జిల్లా అధికారి వాకా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. అగ్ని ప్రమాదాలు విపత్తుల నిర్వహణ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు శిక్షణ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతులు మేరకు నిర్మాణాలు జరిగేలా నిర్దేశించిన భవనాలకు తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ మెజర్మెంట్స్ ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండా భవనాలలో ఎలాంటి కార్యక్రమాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు ఇతర విపత్తులు సంభవించకుండా భవన నిర్మాణాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నిర్మాణాలలో పాటించాల్సిన ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్పించాల్సిన అవగాహన చర్యలపై శిక్షణలో భాగంగా వివిధ అంశాలను వివరించారు. అనంతరం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కార్యదర్శులు అడిగిన వివిధ సందేహాలను నివృత్తి చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రజలకు కలిగే సందేహాలను నివృత్తి చేసేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం కార్యాలయంలో నిర్వహించే ఓపెన్ ఫోరం కార్యక్రమంలో కమిషనర్ ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల నుంచి 19 అర్జీలను స్వీకరించారు. వాటిలో 7 సమస్యలకు శాశ్వతమైన పరిష్కారాలను అందించారు. సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. మిగిలిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరిష్కారాలు అందజేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు, టిపిఓలు, టీపీబిఓలు, వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనాఒలియో ఇండస్ట్రీస్ సాయం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పారిశ్రామిక అభివృద్ధిలో కీలకంగా కార్యకలాపాలు సాగిస్తున్న అనాఒలియో ఇండస్ట్రీస్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి సాయం చేయడం జరిగింది. స్థానిక ఎస్సై ప్రసాద్ రెడ్డి అభ్యర్ధన మేరకు శుక్రవారం స్ప్రిట్ ఎయిర్ కండిషనర్ అందజేశామని కంపెనీ జనరల్ మేనేజర్ వినోద్ కృష్ణ కుమార్, హెచ్ ఆర్ మేనేజర్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాగ్రిని శిక్షణ కేంద్రం ఇన్స్పెక్టర్ నాగేశ్వరమ్మకు అందజేసి వారి నుండి అంగీకార పత్రం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదినాన్ని నిర్వహించిన టీడీపీ నేతలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను వెంకటాచలం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చౌటపాలెం పిఏసిఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక పిఏసిఎస్ సొసైటీ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్ నిర్వహించి నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువత మరియు విద్యా రంగాల అభ్యున్నతికి లోకేష్ బాబు చేస్తున్న కృషిని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టం రెడ్డి రాధాకృష్ణ రెడ్డి, సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జున రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లెపు మునుస్వామితో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మర్రిపాడులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మర్రిపాడు మండల కేంద్రంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం మర్రిపాడు బస్టాండ్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించటం జరిగింది. ముందుగా అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమవరం సొసైటీ ఉపాధ్యక్షులు యలగాల వెంకటేశ్వర్లు, డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగేడుపల్లి శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షులు మందా జనార్ధన్‌రెడ్డి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శాఖపురం సురేష్, తెలుగు యువత ఉపాధ్యక్షులు గుమ్మ రవీంద్ర రెడ్డి, అలా. సురేష్(తె.యు.ఉ) గౌస్ బాషా, ఏడుకొండలు, చంద్రబాబు, రమేష్ తదితరులు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ సిటీ ప్రాంతంలో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం ఇస్కాన్ సిటీ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బందితో కలిసి స్థానికంగా ఉన్న లేఔట్ నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న డ్రైన్ కాలువ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. అనంతరం బట్వాడిపాలెం కూడలి దగ్గర డివైడర్లను, పరిసరాలను పరిశీలించారు. పొదలకూరు రోడ్డు ప్రాంతంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఓవర్ లోడ్‌గా ఉండటాన్ని గమనించిన కమిషనర్, వాహనాన్ని ఆపి డ్రైవర్ను మందలించారు. నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ ఇసుక రవాణా చేయాలని, నిబంధనలు పాటించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## లోకేష్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, వారి సతీమణి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతికుమారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అభయాంజనేయస్వామి దేవాలయంలో జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలశెట్టి శ్రీధర్, బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కంది మల్లికార్జునరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి 511 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేకపాటి గెస్ట్ హౌస్ లో కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధికి యువనేత నారా లోకేష్ చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, రైతులకు అండగా నిలుస్తున్నదని అన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో స్థానిక ఆర్టిసి బస్టాండ్ వద్ద శుక్రవారం ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలం నలుమూలల నుంచి నేతలు కార్యక్రమానికి హాజరు కావడంతో, ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ యువగలం పాదయాత్ర చేపట్టి 4వేల కిలోమీటర్లు నడిచిన ఘనత యువనేత నారా లోకేష్ అన్నారు. రాష్ట్రాన్ని ఐటి హబ్‌గా నిర్మించేందుకు లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. విద్యాశాఖలో నారా లోకేష్ చేపట్టిన సంస్కరణలు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కోసం ఏ పార్టీలో చేయని విధంగా నారా లోకేష్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొచ్చి దేశంలోని అన్ని పార్టీలకు ఆదర్శంగా నిలిచారన్నారు. నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూనూరు భాస్కర్ రెడ్డి, మందపల్లి మాల్యాద్రి యాదవ్, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,గంటా అశోక్, లింగరాజు అగ్రహారం సర్పంచ్ తిరుమల, జమ్మలపాలెం గ్రామ అధ్యక్షులు సింగమనేని మనోజ్ కుమార్ యాదవ్, బ్రాహ్మణ క్రాక గ్రామ అధ్యక్షులు పున్నం రోసి రెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కూరపాటి సుధాకర్ రెడ్డి, కొల్ల రాధాకృష్ణ,గద్దె బ్రహ్మయ్య, గంట సుబ్బానాయుడు, కాసు చెంచు నాయుడు, పూనూరు మహేంద్ర రెడ్డి,జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, సొసైటీ డైరెక్టర్ జానీ భాష, బిజెపి మండల అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి,మండల కుటమి నాయకులు పాల్గొన్నారు.

# ఓటుహక్కును అందరూ తెలుసుకోవాలి : ఆర్డీఓ పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఓటు విలువను అందరూ తెలుసుకోవాలని, ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఆంధ్రా ఇంజనీరింగ్ కాలెజిలో ఆర్డీవో ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్డీవో పావని ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య భారత దేశంలో ఓటుద్వారానే పాలకులను ఎన్నుకోవాల్సిన విషయం సర్వం విధితమేనన్నారు. ఓటు అత్యంత పవిత్రమైనదన్నారు. 18సంవత్సరాలు నిండిన వారంతా ఓటుకు అర్హులేనని, ఓటు పొందడం తమ హక్కుఅని, అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. పొందిన ఓటును ఎన్నికల సమయంలో సద్వినియోగం చేసుకోవాలని, మంచి అభ్యర్థులను తమ ఓటు ద్వారా ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని ఆమె సూచించారు. ఓటు ఆవశ్యకతను ఆమె వివరించారు. ఎన్నికల సంఘం అర్హులైన వారందరూ ఓటరుగా ఉండాలన్నదే లక్ష్యంగా అవకాశం కల్పిస్తుందన్నారు. ఓటును దుర్వినియోగం చేయరాదని పావని కోరారు. ఈ సదస్సులో బిఎల్‌వోలు, రెవిన్యూసిబ్బంది, ఇంజనీరింగ్ కాలెజి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక విజ్ఞాన్ డిగ్రీ కాలేజ్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.నారాయణరెడ్డి, సెట్నల్ సీఈఓ ఏ.నాగేశ్వరరావు, జిల్లా యువజన అధికారి ఏ.మహీదర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ లీడ్ బ్యాంక్ కోఆర్డినేటర్, ఎఫ్ఎల్‌సీ వి.రవిశంకర్, కే.గురుస్వామి (ఎఫ్ఎల్‌సీ, ఏపీజీబీ), ఎస్కే. నౌరాజ్ (ప్రెసిడెంట్, ట్రీస్), ఎం.అంజయ్య (ఎక్సైజ్ ఎస్ఐ, పొదలకూరు), బి.శ్రీనివాసరావు (మేనేజర్, సెట్నెల్) పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం, దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన త్యాగాలు, యువతలో దేశభక్తి ప్రాధాన్యతను వివరించారు. అనంతరం 'సైబర్ నేరాలు-మహిళల అక్రమ రవాణా' అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించారు. అదే సమయంలో సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలి, మహిళల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సమాజం పోషించాల్సిన పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 105 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యానాదులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

**మనుబోలు, మేజర్‌న్యూస్ :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీఎంయూ, ఐటిడిఏ యానాదులు, నెల్లూరు సమన్వయంతో సంక్షేమ దిశగా అడుగులు' కార్యక్రమంలో భాగంగా యానాదులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన, ఆధార్ ఆధారిత పత్రాల పంపిణీ చేశారు. మనుబోలు మండలం లోని కొండూరుసత్రం జట్ల కొండూరు సచివాలయం పరిధిలోశుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాది గిరిజన కుటుంబాలకు ఆధార్ నమోదు, జనన--మరణ ధృవపత్రాలు, రేషన్, కుల, ఆదాయ ధృవపత్రాలు, బ్యాంక్ ఖాతాలు, ఉపాధి కార్డులు, అభా కార్డులు తదితర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ (ఎస్‌పిఓ, పిఎంయూ గిరిజన సంక్షేమ శాఖ, విజయవాడ), తహసీల్దార్, జివిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపిడిఓ, జాన్ -పిఐఓ, సుధాకర్ - పి ఐ ఓ, మస్తాన్ -ఏపిఐఓ, బషీర్బా- ఏపిఐఓ, ప్రశాంత్ -ఏపిఐఓ, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు. అలాగే మొత్తం 200కు పైగా పత్రాలు, కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా యానాది కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా, ఆధార్, ఆధార్ ఆధారిత పత్రాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

# గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో పేద గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. శుక్రవారం గొల్ల వీధి ప్రాంతంలోని గిరిజన కాలనీలో మండల పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన కేక్ కటింగ్ కార్యక్రమాన్ని పార్టీ నాయకత్వం నిర్వహించింది. పట్టణ టిడిపి అధ్యక్షుడు బోలిగర్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గవర్నర్ తేనెటి విందుకు మురళీమోహన్ రాజుకు ఆహ్వానం



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** యువ కవి రచయిత పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.మురళీ మోహన్ రాజుకు గవర్నర్‌తో కలిసి తేనేటి విందు తీసుకునేందుకు అధికారికంగా శుక్రవారం ఆహ్వానం అందింది. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని విజయవాడలోని లోక్ భవన్ నందు జరిగే గవర్నర్ తేనేటి విందు కార్యక్రమానికి యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాల నుండి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో యువతకు ఉపయోగపడే ఎన్నో స్ఫూర్తి దయాకమైన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నిక చేసిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,యువ కవి మురళీమోహన్ రాజుకు గవర్నర్ కార్యాలయం నుండి తేనేటి విందుకు పిలుపు లభించింది. ఈ సందర్భంగా మురళీమోహన్ రాజు వెళ్ళి కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. గవర్నర్‌తో కలిసి తేనేటి విందు తీసుకునేందుకు మురళీమోహన్ రాజుకు ఆహ్వానం అందడం పట్ల పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక, మానవీయ, పరోపకార దృక్పథాలతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా సమాజాభ్యుదయం కోసం అందించే సేవలకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందనేందుకు సాక్షాత్తు గవర్నర్‌తో కలిసి తేనేటి విందు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొనేందుకు మురళి మోహన్ రాజుకు ఆహ్వానం అందడమే నిదర్శనంగా చెప్పవచ్చు.

## ముగిసిన శిక్షణ తరగతులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌ల ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి హైదరాబాదులోని బెల్లా విస్టా ప్రాంతంలోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు 3రోజులు పాటు జరిగిన 'సిటీ వైడ్ ఇంక్లూజివ్ శానిటేషన్' అంశంపై శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఆరోగ్యశాఖ అధికారితోపాటు నెల్లూరు నగరపాలక సంస్థ వార్డ్ సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు డాక్టర్ బి. గంగాధర్, డి.రేవతి, డాక్టర్ ఎస్.కే తస్లీమ్ భాష, వార్డు అమెనిటీస్ కార్యదర్శి టి.నవ్యసాయిలు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. శిక్షణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకుల ద్వారా ప్రశంసా పత్రాలను అందుకుని, పాల్గొనే అవకాశం కల్పించిన నెల్లూరు నగర మేయర్, కమిషనర్లకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## అందుబాటులోకి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రక్త సంబంధిత క్యాన్సర్లు ఇంకా తీవ్రమైన రక్త వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు అందుబాటు లోకి వచ్చాయి. ఈ కీలక సేవలను కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డా. మౌనికరెడ్డి యల్లాల విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ల్యూకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, అప్లాస్టిక్ అనీమియా వంటి క్లిష్టమైన రక్త సంబంధిత వ్యాధులకు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తోంది. రోగి పరిస్థితిని బట్టి ఆటోలాగస్, అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లాంట్ విధానాలను నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారు. ఈ ట్రాన్స్‌ప్లాంట్‌కు ముందు నుంచి తర్వాత వరకు రోగికి సమగ్ర సంరక్షణ అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా డా. మౌనిక రెడ్డి యల్లాల మాట్లాడుతూ.. బోన్ మారో ట్రాన్స్?ప్లాంట్ ద్వారా రక్త క్యాన్సర్లు, ఇతర తీవ్రమైన రక్త వ్యాధులతో బాధపడుతున్న అనేక మందికి కొత్త జీవితం అందించగలుగుతున్నాం. నెల్లూరులోనే ఈ స్థాయి చికిత్స అందుబాటులో ఉండడం రోగులకు ఎంతో ఉపయోగకరం" అని తెలిపారు.

# సాగరంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నానని అనంతసాగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటీలో శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తకేంద్రం సహకారంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. మండలంలోని 25 గ్రామాల నుంచి భారీగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. రక్తదానం చేసిన తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. అధిక సంఖ్యలో యువకులు పాల్గొనడం విశేషం అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, 500 మంది పైగా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మునగపాటి సునీత సుబ్బరాజు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పల విజయకుమార్, మండల ప్రధాన



కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు,ఆత్మకూరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్, కచ్చి దేవరాయపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లినేని ప్రభాకర్, మండల తెలుగుదేశం యువ నేతలు కాకూరు ప్రసాద్ రెడ్డి, మెట్టుకూరు మనోజ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు, నెల్లూరు జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొర్రా బాబు, మండల తెలుగుదేశం పార్టీ ట్రెజరర్ కాసా సుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు వల్లూరి శ్రావణి, రాపూరు బుజ్జమ్మ, నోటి తిరుపతమ్మ, రాపూరు జనార్దన్ రెడ్డి, కాశీం భాష,చల్లా చంద్రశేఖర్ రెడ్డి, చల్లా నర్సారెడ్డి, చల్లా వెంకటేశ్వర్ల రెడ్డి, అనకర్ల కిరణ్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయంలో బంగారు, వెండి ఆభరణాల తనిఖీ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంకు భక్తులు శ్రీ స్వామి అమ్మవార్లకు సమర్పించిన బంగారు, వెండి ఆభరణాలు తనిఖీ చేయు కార్యక్రమం జరుగుచున్నది. ఆభరణములు తనిఖీ అధికారి పి.సాయిదమ్మ భాయి, దేవదాయ ధర్మదాయ శాఖ, గుంటూరు వారిచే శ్రీ స్వామి అమ్మవార్ల ఆభరణములు పరిశీలన చేసి మూల్యాంకనం చేయుచున్నారు. గతంలో ఈ దేవస్థానం నందు పని చేసిన కార్యనిర్వహణాధికారులు జొల్లు వెంకట సుబ్బయ్య, డబ్బుగుంట వెంకటేశ్వర్లు, శ్రీ వి.గిరికృష్ణ వారు పని చేసిన కాలంలోని బంగారు వెండి ఆభరణములు ప్రస్తుత కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డికి స్వాధీన పరుచుట జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పాలక మండలి సభ్యులు నక్కల శివకృష్ణ, కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగర సుధాకర్, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ఎన్ శ్రీధర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, పూడిపర్తి, పి. శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి శ్రీ స్తంభాల గిరీశ్వర స్వామి దేవస్థానం దేవుని వెల్లంపల్లి, ఎం మోహన్ కుమార్ కార్యనిర్వహణాధికారి, ఇందుకూరుపేట గ్రూప్ దేవస్థానములు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణ పురవీధుల్లో అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి నినాదాలతో కూడిన అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో మెయిన్ బజార్ గుండా పంచాయతీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎల్.రామ్మోహన్ మాట్లాడుతూ ఓటు వేయడం పౌరుడి ప్రాథమిక హక్కన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు పొందాలన్నారు. అనంతరం ఓటు హక్కు దరఖాస్తు విధానం. నోటాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు జీ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో స్థానిక మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో జాతీయ ఓటర్ల




దినోత్సవంలో భాగంగా శుక్రవారం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీకృష్ణారెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో డాక్టర్ టీగోపికృష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీఆర్ హైస్కూల్‌ను సందర్శించిన ఇన్‌చార్జ్ మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వి.ఆర్ మున్సిపల్ హైస్కూల్ ను శుక్రవారం నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సందర్శించారు. విఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో మౌలిక సదుపాయాల గురించి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరావును అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి రూప్‌కుమార్ యాదవ్ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు టి.లక్ష్మీనారాయణ, పీఈటి గురు ప్రసాద్ విఆర్ మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 320 మందికి అన్నదానం కార్యక్రమం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణం వద్ద శుక్రవారం 320 మంది పేదలకు అన్నదానం కార్యక్రమ జరిగింది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ సేవా కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సూచన మేరకు నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ తన చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి విచ్చేశారు. కేక్ కటింగ్ అనంతరం రాష్ట్ర మంత్రి లోకేష్‌కు తెలుగుదేశం పార్టీ ముత్తుకూరు మండలం మత్స్యకార నాయకులు, గ్రామ కాపులు సంయుక్తంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కార్యనిర్వాహకులుగా అక్కయ్య గారి ప్రసాద్, కోడూరు రవి, ఎల్లంగారి ఎల్లయ్య, వలికల సుధాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్లంగారి రమణయ్య, బిసి నాయకులు నడవడి ముత్యంగౌడ్, ముత్తుకూరు తెలుగుదేశం పార్టీ యూత్ వెంకటేష్, కళ్యాణ్, కార్తీక్, విజయ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల ఉన్నత పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిలలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు సాక్షి పేపర్ స్టడీ మెటీరియల్‌ను గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ బాషా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ బాషా మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఏ.బాలకృష్ణ, ఎస్కే కాలేశా, జి.ప్రసాద్, రవి, రాజా, బాబ్జి, శ్రీను, పెంచలయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25 గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలో 25 గ్రామాలలలోశుక్రవారం పశు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు పశు వైద్యాధికారి బాల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈనెల 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు గ్రామాలలో వెటర్నరీ సిబ్బంది ఆధ్వర్యంలో పశువు ఉచిత వైద్య శిబిరాలు జరుగుతాయని ఆయన తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక బస్టాండ్ సెంటర్లో శుక్రవారం మంత్రి నారా లోకేష్ 44వ జన్మదిన వేడుకలను టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం మం డల టీడీపీ కన్వీనర్ బయ్యన్న మాట్లాడుతూ రాష్ట్రానికి భవిష్యత్తు నారా లోకేష్ అన్నారు. రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు నెలకొల్పి యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత లోకేష్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నరసింహులు, జి.ఓబులరెడ్డి, రియాజ్, బాబు, నల్లిపోగు నరసింహులు, ప్రభాకరరాజు, రామ్ మోహన్, నాగయ్యలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవంపై ప్రతిజ్ఞ

**అనంతసాగరం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల తహసిల్దార్ బి.జయవర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల సిబ్బంది జాతీయ ఓటర్ల దినోత్సవంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన మనదేశంలో కుల, మత, జాతి, వర్గం బేధం లేకుండా 18 సంవత్సరాల నిండిన పౌరులందరికీ ఓటుహక్కు కల్పించడం జరిగిందన్నారు. సిబ్బంది స్వేచ్ఛాయుతంగా పక్షపాతముగా ఓట్లు వేస్తామని ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కంటే ప్రసాద్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు పంపిణీ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి స్వానిది పథకంలో భాగంగా వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు పంపిణీ, రుణాల అందజేత కార్యక్రమాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్ హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నత ఆలోచనల మేరకు పేదరిక నిర్మూలన కోసం వీధి వ్యాపారులకు ఆర్థిక భద్రతను కలిగించే దిశగా పీఎం స్వనిధి కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలను అందజేసి వ్యాపారాలను విస్తరించేలా వివిధ కార్యక్రమాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. తీసుకున్న రుణాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ సామాజిక, ఆర్థిక భద్రతలు పొందాలని లబ్ధిదారులకు మేయర్ సూచించారు. అనంతరం నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. రుణాలు పొందిన వారు సకాలంలో తిరిగి చెల్లించి క్రెడిట్ స్కోర్ చక్కగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలని,



అధిక మొత్తాన్ని తిరిగి బ్యాంకుల ద్వారా రుణం పొందే అవకాశాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు మేయర్ చెక్కులను, క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నెల్లూరు మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలా రాణి, బ్యాంకర్లు, సిఎంఎంలు, సిఓలు, ఆర్‌పిలు, వీధి వ్యాపారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి దేవికి ప్రత్యేక పుష్పాలంకరణ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరము దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం వసంత పంచమి సందర్భంగా దేవస్థానం అనివెట్టి మండపం నందు ప్రత్యేక పుష్పాలంకరణతో శ్రీ సరస్వతి అలంకారం ఏర్పాటు చేసి సరస్వతి పూజ (అక్షరాభ్యాసం) సామూహికంగా నిర్వహించటం జరిగింది. అక్షరాభ్యాసంకు హాజరైన పిల్లలకు దేవస్థానం వారు పలక, బలపాలు, పెన్నులు, పుస్తకాలు, రవ్వలడ్డు ప్రాసదం ఉచితంగా వినియోగం చేయడం జరిగింది. రాహుకాల దీపాలు చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకొనిన భక్తులకు ఉచిత ప్రసాద వినియోగ బెల్లంపొంగలి స్వీకరించుట జరిగింది. ఈ శుక్రవారం రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయుట జరిగింది. సాయంత్రం వేదపారాయణం, సంధ్యామేళం, కుంభ హారతులు, రాత్రి పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయి. పై కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, దేవస్థాన ఛైర్మన్ ఏలూరు శిరీష, పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫిషియో సభ్యులు సూరాఘవలు, రఘురామమూర్తి, వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి.

## సాతానుపల్లిలో లోకేష్ జన్మదినోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడుమజరా సాతానుపల్లిలో తెలుగుదేశం యువనాయకుడు, విద్యా శాఖామంత్రి నారాలోకేష్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.



తెలుగుదేశం నాయకులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దావా పెంచలరావు అతిథిగా హాజరయ్యారు. సాతానుపల్లి లోని శ్రీవెంకటేవ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకేష్ జన్మదినోత్సవకేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా దావా పెంచలరావు ప్రసంగిస్తూ యువగళం రూపకర్త, భావితరాలకెరటం, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. తాత నందమూరి తారకరామావుకు తగ్గ మనుమడుగా, తండ్రి చంద్రబాబుకు తగ్గ తనయుడుగా అచిరకాలంలోనే రాజకీయపరిపక్వత సాధించారని, సమర్ధవంతంగా అటు పార్టీని, ఇటు విద్యాశాఖను సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 234రోజులపాటు 2340కిలోమీటర్ల పాదయాత్రచేసి 70సభల్లో అన్నివర్గాలకు భరోసా కల్పిస్తూ ప్రసంగాలు చేశారని దావా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి, నేనునాటీమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఏసిపోగుబాబు, ఆలయ ప్రముఖులు పూనుగుంట నరసయ్య, తెలుగుదేశం నాయకులు పి.ఉదయ్‌కుమార్, పి.జగదీష్, నజీర్‌ఖాన్, పఠాన్ సుభహాన్, కోసూరు చెన్నయ్య, కొంగి పెంచలరావు, ఉదయగిరి బాలకృష్ణ, గట్టుపల్లి పెంచలరావు, జూగుంట చినకొండయ్య, పి.శ్రీరాములు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి సంచారంతో ప్రజలు

▶ ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్రోడ్డు మార్గంలో పెద్దపులి సంచారంపై కొండకింద గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు ఎల్.రామ్మోహన్, ఎంపీడీవో బీ.శ్రీనివాసులు, ఎస్.కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు సూచించారు. శుక్రవారం మండలంలోని జీచెర్లోపల్లి, బండగానిపల్లి గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండగానిపల్లి ఘాట్రోడ్డు అటవీ ప్రాంతంలో పులి సంచారం అటవీ శాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో నిక్షిప్తమై ఉన్నందున ఆ ప్రాంతంలో ఒంటరిగా ప్రయాణాలు సాగించరాదన్నారు. మూగజీవాల పోషకులు అటవీ ప్రాంతానికి వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒంటరిగా పొలాలకు, అడవులకు వెళ్లరాదన్నారు. రాత్రి సమయాల్లో బయట సంచరించరాదన్నారు. ఏదైనా అత్యవసరమైతే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చినవెంకటయ్య, డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రావు, ఎల్బీవోలు లక్ష్మీప్రసన్న, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్వులు కరీముల్లా, చినబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథుని సప్తవాహనాల సేవ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకుల పేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో రథసప్తమి నాడు సప్తవాహనాలు, సింహ వాహనం, హంసవాహనం, బంగారు తిరుచ్చి, గరుడసేవ, శేష వాహనం, సూర్యప్రభ, చంద్రప్రభ సేవ నిర్వహించనున్నారు. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి రథసప్తమి సందర్భంగా జనవరి 25వ తేదీ ఆదివారము ఉదయం 6 గంటల నుండి శ్రీ స్వామి వారికి సప్తవాహన సేవలు జరుగును. రథసప్తమి అనగా సూర్య భగవానుని జయంతి, రథసప్తమి రోజు శ్రీ సూర్య భగవానుని ఆరాధించడం పుణ్యప్రదం. ఈ సందర్భంగా అనేక దివ్య దేశములలో సూర్యోదయం నుంచి సప్త (ఏడు) వాహన సేవలు నిర్వహించడం, సదరు సేవలు తిలకించి శ్రీ స్వామివారి అనుగ్రహం పొందడం జరుగుతూ వున్నది. అదే విధంగా శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానంలో ఈ సప్త వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు అని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకుని సరస్వతీ క్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చదువుల తల్లి జన్మదినంగా భావించే వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించడం విశేషం.నెల్లూరు మూలాపేట లోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం లో పిల్లలకు అక్షరాభ్యాసం వైభవంగా నిర్వహించారు. వసంత ఋతువుకు స్వాగతం పలుకుతూ, జ్ఞానప్రదాయిని సరస్వతీ దేవి జన్మించిన 'వసంత పంచమి' పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించి, అమ్మవారి దర్శనానికి క్యూ కట్టారు.తమ పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని వేలాది మంది తల్లిదండ్రులు సరస్వతి దేవి ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలు, ఆలయాల్లో విద్యా జ్యోతిని వెలిగించి చిన్నారులకు ఓనమాలు దిద్దించారు. ఈ ఏడాది వసంత పంచమికి ఒక ప్రత్యేకత ఉంది. శుక్రవారం నాడు రావడం, అలాగే సర్వార్థ సిద్ధి యోగం, రవి యోగం వంటి శుభ యోగాలు కలవడంతో శుక్రవారం రోజు చేసే పూజలకు అత్యంత ఫలదాయకమని పండితులు తెలిపారు. కేవలం ఆలయాల్లోనే కాకుండా, విద్యాసంస్థల్లో కూడా సరస్వతీ పూజలను ఘనంగా నిర్వహించారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించాలని విద్యార్థులు, మేధావులు ఆ చదువుల తల్లిని వేడుకున్నారు.

## తడి పొడి వ్యర్థాల నిర్వహణపై అవగాహన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని చెత్త నుండి సంపద కేంద్రంలో శుక్రవారం తడి చెత్త పొడి చెత్త పై డిప్యూటీ ఎంపీడీవోలకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి పొడి చెత్త సేకరణ పద్ధతిపై తెలియజేశారు. ప్రతి గృహము నుండి తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా డబ్బాలలో వేయాలన్నారు పంచాయతీ గ్రీన్ అంబాసిడర్స్ సేకరిస్తారని తెలిపారు పట్టణాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పరిశుభ్రతతో పాటు వ్యర్థాల నిర్వహణ వలన ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి అని తెలిపారు స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు ప్రజలలో చైతన్యాన్ని పెంచి పర్యావరణ కాలుష్య రహిత జీవనశైలికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు కార్యక్రమ పరిశీల కురాలు జరీనా బేగం గ్రీన్ అంబాసిడర్స్ డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా లోకేష్ జన్మదినోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శుక్రవారం తెలుగుదేశం యువనాయకుడు, రాష్ట్ర విద్యాశాఖామంత్రి, యువగళం నిర్వాహకుడు నారాలోకేష్‌బాబు జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా తెలుగుదేశం నాయకులు నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ, రూరల్ మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. బాణాసంచాలు, కేక్‌కటింగ్‌లు లేకుండా సామాజిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్తానిక మున్సిపల్ బస్టాండు వద్ద పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్నవారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు ప్రసంగించారు. నారాలోకేష్ యువనాయకుడుగా యువగళం పాతయాత్రను ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా వేలాదికిలోమీటర్ల దూరం నడిచి అన్నివర్గాల సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారని, అందరికీ భరోసా కల్పించి తెలుగుదేశం అధికారంలోకి వచ్చేలా చేశారని పేర్కొన్నారు. ఆయన విద్యాశాఖను చేపట్టి అనేక సంస్కరణలతో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తెచ్చారని, అనేక దేశాల్లో తరచూ పర్యటిస్తూ కంపెనీలను మన రాష్ట్రానికి తెచ్చేందుకు, తద్వారా నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవిరళ కృషి సాగిస్తున్నారని పేర్కొన్నారు. దాంతోపాటు పార్టీపట్ల, పార్టీ కార్యకర్తల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆయన నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆశాజ్యోతి నారా లోకేష్ అని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా



వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, గంధళ్ళ వేణు, తెలుగుదేశం పట్టణ ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, టిడిపినాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, కొండ్రెడ్డి రమణారెడ్డి,నల్లబోతుల వెంకటేశ్వర్లు, షేక్ ఖాజావలి, పి.రామ్మోహన్‌రెడ్డి, వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డి, దాసరి మధుసూధనరావు, కాపా వెంకట సుబ్బయ్య, చిన్నా, చంద్రా మల్లికార్జుననాయుడు, నాగినేని పెంచల నాయుడు, దామినేని పెంచలనరశింహులునాయుడు, షేక్ హుస్సేన్, కొప్పోలు చిన్నపురెడ్డి, అంకిరెడ్డి, ఏలూరు కిరణ్‌కుమార్, మథీన్, ఖాజామస్తాన్, కిన్నెర నరశింహరావు, పలువురు టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు రాపూరు మండలంలో స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచనల మేరకు పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షులు చెన్ను తిరుపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో శు

## చెన్ను సోదరుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పండ్లు, రొట్టెలను పంచారు. అనంతరం అగర్తకట్టలోని చల్లాయానాదులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు రాపూరు మండలం తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, చెన్ను పెంచలరెడ్డి, మధురెడ్డి, పరంధామరెడ్డి, సూర్యప్రకాష్, పెంచలయ్య, చాన్ బాషా, కన్నయ్య, భాస్కర్, భాస్కర్ రెడ్డి, సికిందర్, రమణమ్మ, చంద్ర, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వినియోగదారులు సహకరించాలి : టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్**



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు టౌన్ డివిజన్ ఆధీనంలో ఉన్న 33/11 రామమూర్తి నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డంకిగా మారిన చెట్ల కొమ్మలు తొలగింపు పనులు జరుగుతున్నందున బాలాజీ నగర్, అన్నపూర్ణ అపార్ట్ మెంట్. నారావారి సెంటర్, ఆదిత్య నగర్, వాసవి నగర్, రాంజీ నగర్, స్వామిదాస్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మన్నేపల్లి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 33/11కేవీ హరనాథపురం సబ్‌స్టేషన్ నందు మరమ్మత్తు పనులు జరుగుతున్నందున శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు, హరనాథపురం, పినాకిని అవెన్యూ, ఆకుతోట, సర్వేపల్లి కాలువకట్ట, చిల్డ్రన్స్ పార్క్, అయోధ్యనగర్, మధురానగర్, అపోలో హాస్పిటల్ పరిసం ప్రాంతాలతోపాటు బలిజపాలెం ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇదే క్రమంలో 33/11 కె.వి. రాజేంద్ర నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ లకు అడ్డంగా ఉన్న చెట్లకోమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున వాకర్స్ రోడ్డు, పరమేశ్వరి అవెన్యూ, పరమేశ్వరి నగర్, గుప్తా పార్క్, బిఈడి కాలేజీ, బ్రాహ్మణ వీధి పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8నుండి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ మార్పులను సహృదయులైన విద్యుత్ వినియోగదారులు గమనించాలని, అత్యవసర విభాగం వారు ముందస్తు చర్యలో భాగంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

# సింహపురిలో వసంత పంచమి

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మద్దెలమడుగులోని సింహపురి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతిదేవి పుట్టినరోజు శుభ సందర్భముగా నూతనముగా పాఠశాలలో చేరబోవు 3 సంవత్సరాలు నిండిన చిన్నారులకు పాఠశాల యజమా న్యం వేద పండితులచేత అక్షరా భ్యాస పూజా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి పిల్లలందరికీ విద్యా పరికారాలు పంపిణీ చేయడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. అదేవిదంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ అజ్ఞానమనే చీకటిని ప్రాలదోలి జ్ఞానమనే వెలుగుని నింపేందుకు పురోహితులచేత హోమాది కార్యక్రమాలు నిర్వహించి పిల్లలందరికీ బీజాక్షరాలు లిఖించి, విద్యా పరికరాలు పంపిణీచేసి పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులందరికీ మరియు ఉపాధ్యాయ బృందానికి పూజా ప్రసాదాలు, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డితెలిపారు.




# సర్వేపల్లిలో నేతాజీ 129వ జయంతి వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అధ్యక్షతన నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపకుడైన నేతాజీ త్యాగం, దేశభక్తిని నాయకులు స్మరించారు. నేటి యువత నేతాజీని ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, పొట్లూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల జిల్లేడు ఆకులుతో రథసప్తమి తల స్నానం శ్రేయస్కరం

**జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీజీ మురళీకృష్ణ**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సూర్యోదయానికి ముందే 7 తెల్ల జిల్లేడు ఆకులను తలపై ఉంచుకొని శ్లోకం చెబుతూ స్నానం చేయడం శ్రేయస్కరమని ఈ సందర్భంగా రథసప్తమి నాడు శుభం కలుగుతుందని జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం రథసప్తమి గురించి మేజర్ న్యూస్ తో మాట్లాడారు. జనవరి 25న ఆదివారం రథసప్తమి రావడం విశేషమని తెలియజేశారు. మాఘ శుద్ధ సప్తమి రథసప్తమి అన్నారు. తెల్ల జిల్లేడు ఆకులు తలపై పెట్టుకుని సప్త సప్త మహాసప్త సప్త ద్వీపా వసుంధర, సప్తార్క పూర్ణ మాదాయ సప్తమీ రథసప్తమీ శ్లోకం పఠిస్తూ స్నానం చేయడం మంచిదన్నారు. ఆదిత్య హృదయం పారాయణం భక్తిశ్రద్ధలతో పఠిస్తూ సూర్యుడికి చిక్కుడు ఆకులలో గోధుమ రవ్వ కేసరిని నైవేద్యంగా సమర్పించాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, కోర్టు కేసులు, గుండె, కంటి సంబంధిత వ్యాధులు ఉన్నవారు ఆదిత్య హృదయ పారాయణం చేస్తే విశేష శుభ ఫలితాలు ఉంటాయని జ్యోతిష శిరోమణి పేర్కొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడు కలను ఏఎస్పేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ?ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు దర్గా లోపల ఉన్న సమాధులపై గలేపు వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రార్థనలో నిర్వహించారు అనంతరం దర్గా సెంటర్ లో నారా లోకేష్ జన్మదిన సందర్భంగా భారీ ఎత్తున బాణాసంచా కాల్చి భారీ కేక్ ను కట్ చేశారు నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు కేకును నాయకులు కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం దర్గా వద్ద మానసిక సమస్యలతో బాధపడుతున్న నిరాశ్రయులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు నారా లోకేష్ సేవా భావనను ఆచరణలో చూపించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు రాజవోలు పీఏసీఎస్ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా ఏఎస్పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష పెద్దబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి మండల టిడిపి యువత అధ్యక్షులు సూరం నవీన్ కుమార్ రెడ్డి మండలంలోని టిడిపి నాయకులు అల్లంపాటి సుబ్బారెడ్డి మళ్లీనేని వెంకటేశ్వర్లు పైడి శ్రీనివాసులు సూరం జనార్ధన్ రెడ్డి దామెర హజరత్ అయ్యా దామెర అనిల్ దలువాయి వెంకటేశ్వర్లు షేక్ షబ్బీర్ అఫ్జల్ ఖాజామీయా రహమత్ నవాజ్ కుప్పురుపాడు సాగునీటి సంఘ అధ్యక్షులు సురేష్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.